జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

మంగళవారం 4 ఫిబ్రవరి 2025 పేజీలు 8



## ట్రాన్స్జెండర్ సర్టిఫికెట్ అందజేసిన కలెక్టర్



6లో..

# పల్లె దవాఖానాలకు సుస్తీ

వైద్యులు ఉండరు
వైద్యం అందదు
ఏఎన్ఎం
ఆశవర్కర్లే దిక్కు
అత్యవసర వైద్యం
అందకా ప్రజల అవస్థలు
జిల్లా వైద్య అధికారి చర్యలు
శూన్యం

మంగపేట, ఫిబ్రవరి03(ప్రజా జ్యోతి ): గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన పల్లె దావఖానాలు పేరుకు మాత్రమే అన్న చందంగా మారాయి.ఆయా గ్రామ ప్రజలకు దూరబారాన్ని తగ్గించి ప్రజల చెంతకే వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పల్లె దావఖానాలు ఏర్పాటు చేసింది. స్థానికప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సమంతరంగా వైద్యసేవలు అందించేందుకు ఒక్కో దవాఖాన కు ఒక ఏ ఎన్ యం, ఆశా కార్యకర్తలతో పాటు ప్రత్యేక వైద్యధికారిని నియమించింది.వీరు ఉదయం 9.30 నుండి సాయంత్రం4గంటల వరకు ప్రజలకు 12 రకాల వైద్య సేవలు అందించాలి.ప్రభుత్వ వైద్యసేవలను గ్రామాలకు చేరువచేయడానికి విప్లవత్మకమైన మార్పు తీసుకవచ్చే విధంగా ఆయా గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రాలను పల్లె దావఖానాలుగా మార్చింది.

2 లో..




## ప్రతిభ వున్న క్రీడాకారులకు ప్రోత్సహం

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 03, ప్రజా జ్యోతి: క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ క్రీడాకారులకు సూచించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం ముగిసిన రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ మీట్‌లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం అభినందించారు.

6లో..







# పల్లె దవాఖానాలకు సుస్తీ

మొదటి పేజీ తరువాయి

స్థానికప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సమంతరంగా వైద్యసేవలు అందించేందుకు ఒక్కో దవాఖానకు ఒక ఏ ఎన్ యం, ఆశా కార్యకర్తలతో పాటు ప్రత్యేక వైద్యధికారిని నియమించింది.వీరు ఉదయం 9.30 నుండి సాయంత్రం4గంటల వరకు ప్రజలకు 12 రకాల వైద్య సేవలు అందించాలి.ప్రభత్వ వైద్యసేవలను గ్రామాలకు చేరువచేయడానికి విప్లవత్మకమైన మార్పు తీసుకవచ్చే విధంగా ఆయా గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రాలను పల్లె దావఖానాలుగా మార్చింది.

**పర్యవేక్షణ కరువు ...** పల్లె దావఖానా నిర్వహణపై సంబంధిత వైద్యరోగ్యాశాఖ పర్యవేక్షణ కరువైందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.మంగపేట మండలంలో బ్రాహ్మణపల్లి పిహెచ్ సి పరిధిలోని దొమెడ, చుంచుపల్లి పిహెచ్ సి పరిధిలోని నర్సింహాసాగర్, మంగపేట పిహెచ్ సి పరిధిలోని తిమ్మంపేట, చేరుపల్లి, బుచ్చంపేట, కమలాపురంలోమొత్తం ఆరు సబ్ సెంటర్లను పల్లె దవాఖానలుగా మార్చారు.ఆయా దావఖాణాల్లో రోగులకు అవసరమైన పరీక్షలు నిర్వహించడానికి సౌకర్యాలు కల్పించింది. పల్లె దావఖానాల్లో రోజువారీగావైద్యులు అందుబాటులో ఉంటారని పిహెచ్ సిలో అదేవిదంగా 12రకాల వైద్యసేవలు అందుతాయన్న విషయం గ్రామ ప్రజలకు తెలియదు అంటే వైద్యుల తీరు ఎలావుందో అర్థం చేసుకోవచ్చు. కొందరువైద్యులు నెలకు నాలుగు ఐదు రోజులు వచ్చి రోజు హాజరు అవుతున్నట్లు సంతకాలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**వైద్యధికారి ఉన్న విషయం తెలియదు ..** గ్రామాల్లో సబ్ సెంటర్లను పల్లెదావాఖానా అంటారానిమాత్రమే తెలుసు. పిహెచ్ సి లో అన్ని రకాల వైద్యసేవలు అందుతాయన్న సమాచారం మాకు తెలియదు.పిహెచ్ సి లో వైద్యధికారి ఉంటాడనే విషయం తెలియదు ఏప్పుడు అతని చూడలేదు.

**– గాజర్ల రాజు మాదిగ టి ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు**

**అందించాల్సిన వైద్యసేవలివే....** గర్భిణీలు, పిల్లలకు బుధ శనివారాల్లో వైద్యాధికారి పరీక్షలు నిర్వహించి టీకాలు



వేయాలి. క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు బాధితులకు ఇక్కడే పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వాల్సి ఉంది.నావజాత శిశువులకు,కౌమార దశ పిల్లలకు,వృద్దులకు ప్రత్యేక సేవలు అందించాల్సి ఉంది.పల్లె దావఖానా పరిధిలో కుటుంబ నియంత్రణ పాటించేలా అవగాహన కల్పించాలి. చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు, కంటి సమస్యలకు పరీక్షలకు చికిత్స అందించే ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. మానసిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారి స్థితిని బట్టి సంబంధిత ఆసుపత్రి కి



సిఫార్సు చేయాల్సి ఉంటుంది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశబెట్టే పథకాలు,కార్యక్రమాలను అమలు చేయాల్సి ఉంటుంది. పై విషయం పై జిల్లా వైద్య అధికారిని వివరణ కోసం చరవాణి లో రెండు సార్లు ప్రజా జ్యోతి మంగపేట మండల రిపోర్టర్ ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

# లక్ష డప్పుల కార్యక్రమం విజయవంతం చేయాలి

**– లక్ష డప్పులు, వెయ్యి గొంతులకు కదం తొక్కండి**

**ఎమ్మార్పీఎస్ తాళ్ల ఊకలు గ్రామ అధ్యక్షులు తప్పెట్ల వెంకన్న (చిన్న)**

**మరిపెడ,ఫిబ్రవరి03(ప్రజాజ్యోతి)**

లక్ష డప్పుల వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ తాళ్ల ఊకల్ గ్రామ అధ్యక్షుడు తప్పెట్ల వెంకన్న(చిన్న) పిలుపునిచ్చారు.సోమవారం మరిపెడ మండలంలోని తాళ్ల ఊకల్ గ్రామంలో లక్ష డబ్బులు వెయ్యి గొంతులు కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నాడు హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున కదం తొక్కి మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి తరలివచ్చి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్ల ఊకల్ గ్రామ ఉపాద్యక్షులు తప్పెట్ల మధు,తప్పెట్ల సుధాకర్,తప్పెట్ల సోమయ్య,సీమ వెంకన్న,ఇరుగు సోమయ్య,ఇరుగు లక్ష్మయ్య,తప్పెట్ల మల్లయ్య,తప్పేట్ల జానీ,తప్పెట్ల బిక్షం మిడతపల్లి మురళి,లంజపెల్లి వెంకటేష్, లంజపెల్లి వెంకన్న,తప్పెట్ల అవిలమ్మ, తప్పెట్ల నిర్మల,తప్డేట్ల ఆరెమ్మ, మంగళంపెల్లి రాములమ్మ,తప్పెట్ల ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో



**వర్ధన్నపేట ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి ):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు నిర్లక్ష్యంపై ఆందోళన చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పట్టణ కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారిపై నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి లు మాట్లాడారు... తెలంగాణ రాష్ట్రంలో ఏనమిది మంది ఎంపీలు - ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణకు బడ్జెట్లో నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారన్నారు. పలు ప్రాజెక్టులు , పథకాల కు,నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీకి వినతి పత్రం ఇచ్చినప్పటికీ బడ్జెట్లో కేంద్రం తెలంగాణకు మొండి చెయ్యి చూపిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ మాజీ కౌన్సిలర్ లు, సమ్మెట సుధీర్,తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పత్రి బాను, మార్కెట్ డైరెక్టర్ లు యెద్దు శ్రీనివాస్,మల్యాల దేవేందర్,టెంపుల్ డైరెక్టర్ బండి సరిత,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిదుము ల్ల భాస్కర్,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా నాయకులు తూల్ల రవి,టౌన్ కాంగ్రెస్ నాయకులు సిలి వేరు శ్రీధర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లేపాక సమ్మయ్య,మాజీ డైరెక్టర్ మాదవి, తాటికాయల దిలీప్,బిర్రు రాజు,పోసాని దేవేందర్ రావు,మరుపట్ల ప్రశాంత్,ఎండి సోహెల్, జన్ను బిక్షపతి,అనిమి రెడ్డి రామ్ చంద్రారెడ్డి,దుప్పెల్లి రమేష్,దుబ్బ యాకయ్య లు పాల్గొనడం జరిగింది.

# బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్

**రాయపర్తి, ఫిబ్రవరి 3, ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండలం శివరామాపురం గ్రామంలో డీలర్ చెడుపాక దయాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా రాలేదు ఇంకా సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందించిన ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో పంపిణి చేసిన రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్, ఫౌండేషన్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు నాగపూరి సోమయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్, ప్రతినిధులు పసునూరి యకూబ్ రెడ్డి, చెడుపాక యాకయ్య, గజవెల్లి ప్రసాద్, కోలా సంపత్, ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, విరస్వామి, అంజయ్య, ప్రభాకర్, కృష్ణ మూర్తి, రవి, బందు యాకయ్య, మహేందర్, రామ్ నర్సయ్య, యాకయ్య, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట నాయకులు



**వర్ధన్నపేట ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి ):** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమించబడ్డ గంట రవికుమార్ ని శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గం నాయకులు . ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ కన్వీనర్ శ్రీరామ్ భూపాల్ . వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్. జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి. రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు పంజా వెంకటేశ్వర్లు. హనుమకొండ జిల్లా దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బర్ల నవీన్. హసన్ పర్తి మాజీ మండల అధ్యక్షులు చంద్రమౌళి ఉన్నారు. రెండోసారి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన గంట రవికుమార్ భారతీయ జనతా పార్టీని జిల్లాలో ఎదురులేని శక్తిగా తీర్చిదిద్దే విధంగా పనిచేసే కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి కార్యకర్తల సాధక బాధకాల ను కూడా తీర్చడంలో ముందు ఉంటానని కార్యకర్తలకు మనోధైర్యం కల్పించారు.

# ఐనవోలు దేవస్థానంలో విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనము

**పూజ కార్యక్రమంలో పాల్గొన్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ ఐనవోలు ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి ):** హనుమకొండ జిల్లా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో గల శ్రీ భ్రమరాంబిక అమ్మవారి ఆలయంలో గలవసంతపంచమి సందర్భంగా అమ్మవారి (11వ) ఏకాదశ వార్షికోత్సవము, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, అమ్మవారికి నవకలశస్నపన, పంచామృ, నవరస, సుగందపరిమళ ద్రవ్యాభిషేకము, చండీహవనము, మహనివేదన, నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ. ఈ కార్యక్రమంలో టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, దేవాలయ ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్, వినాయక్ జోషి, అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ,నరేష్ శర్మ, మరియు భక్తులు అర్చక సిబ్బంది పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీలో అక్రమ కట్టడాలకు నోటీసులు జారీచేసినకార్యదర్శి

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామపంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై మండల పంచాయతీ ఆఫీసర్ టి రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి బి సాయిరాం నోటీసులు అందించడం జరిగింది. ఇట్టి సందర్భంలో మండల పంచాయతీ అధికారి టి,రామ్మోహన్ మాట్లాడుతూ రాజుపేట గ్రామపంచాయతీ ఏజెన్సీ గ్రామమని ఇట్టి గ్రామంలో పిస నిబంధనలను వర్తిస్తాయని ఇట్టి నిబంధనకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు నిర్మిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది.



## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ జనరల్ సెక్రెటరీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

**వరంగల్,(ప్రజాజ్యోతి):** గాంధీభవన్ లో బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని సోమవారం రోజున భారతీయ కిసాన్ యూనియన్ నేషనల్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అపరాతి నాంపల్లి యాదవ్, మర్యాద పూర్వకంగా కలిశారు. ఇట్టి విషయం పై మాట్లాడుతూ ఎన్నికల కోడ్ తో సంబంధం లేకుండా రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర రైతాంగానికి తాగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు



## ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

**వెంకటాపురం,ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం బిజెపి పార్టీ ములుగు జిల్లా కౌన్సిల్ మెంబర్ బుల్లె సునీల్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత దేశ ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ..కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బిల్లు రైతులకు ఐదులక్షల రూపాయల వరకు కిసాన్ క్రెడిట్ రుణాలు పెంపుదల,చిన్న మధ్య తరగతి కుటుంబాలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ పథకాలు,చిరు ఉద్యోగులకు ఆదాయ పన్ను వర్తింపు విషయాల్లో బడ్జెట్ ఆనంద దాయకంగా ఉందని తెలియజేస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా పార్టీ సూచనలతో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సంక హేమసుందర్, జిల్లా సెక్రటరీ రఘురాం, మండల జనరల్ సెక్రెటరీ సాధనపల్లి విజయ్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోకిల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి గంట రవికుమార్

**వరంగల్ తూర్పు ఫిబ్రవరి 03 ప్రజాజ్యోతి :** వరంగల్ బీజేపీ జిల్లా ధ్యక్షుడిగా కొనసాగే అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు శ్రీ కిషన్ రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ బండి సంజయ్ కుమార్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంఘటన) శ్రీ చంద్రశేఖర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ…ఈ అవకాశం ఒక సాధారణ పదవి కాదని, కార్యకర్తల నమ్మకాన్ని నిలబెట్టే గౌరవ భాద్యతగా భావిస్తున్నాను. నాపై నమ్మకాన్ని ఉంచిన పార్టీ నాయకత్వాన్ని వమ్ము చేయకుండా, జిల్లాలో బీజేపీ బలపడి, ప్రతి బూత్ స్థాయిలోనూ పార్టీ బలోపేతం అయ్యేలా శ్రమిస్తాను. వరంగల్ జిల్లాలోని మండలాల నుంచి నగర డివిజన్ల వరకు, పట్టణాల నుంచి గ్రామాలకు పార్టీ సిద్ధాంతాలను, ప్రజా ఉద్యమాలను మరింత వ్యాప్తి చేసే దిశగా ముందుకు సాగుతాను. పార్టీ సీనియర్ నేతల మార్గదర్శకత్వంలో, రాష్ట్ర జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా జిల్లా స్థాయిలో కార్యక్రమాలను అమలు చేస్తాను. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడమే నా మొదటి ప్రాధాన్యత. స్థానిక సంస్థల, కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను విజయం సాధించేలా సమగ్ర కార్యాచరణ రూపొందిస్తాను. పార్టీలో ఉన్న అనుభవజ్ఞులైన నాయకులను, సమర్థ కార్యకర్తలను, కొత్త తరం యువతను ఒకతాటిపైకి తీసుకువచ్చి, సామాజికంగా ప్రభావం చూపే ఉద్యమాలను చేపట్టి ప్రజలకు పార్టీ యొక్క అసలైన సంకల్పాన్ని తెలియజేస్తాను. ప్రతి కార్యకర్తను ఆదరిస్తూ, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వారి శ్రమను గౌరవిస్తూ, పార్టీలో సత్వర నిర్ణయాలు తీసుకునేలా ముందుకు వెళ్తాను.



# ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు



**రాయపర్తి, ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కట్ చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు నోట్‌బుక్స్, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటొత్ హమ్యా నాయక్,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,మాచర్ల ప్రభాకర్,రెంటాల గోవర్దన్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు,పెండ్లి మహేందర్ రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, ఏసీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎండీ ఉస్మాన్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గుడుంబా స్థావరాలుపై పోలీసుల దాడులు



**వెంకటాపురం,ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బెస్తగూడెం గ్రామంలో గుడుంబా స్తావరాలపై పోలీసులు కోరడా ఝుళిపించారు.సోమవారం ఉదయం కార్టన్ అండ్ సెర్చ్ లో భాగంగా వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్,ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో సారా తయారీకి సిద్ధంగా ఉన్న సుమారు 2వేల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ..గ్రామాలలో ఎవరైనా నాటుసారా తయారుచేసినా,అమ్మినా అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.తనిఖీల్లో పట్టుబడ్డ బెస్తగూడెం గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో సివిల్,సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయింపుల్లో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

**రాయపర్తి ,ఫిబ్రవరి 3 ,ప్రజా జ్యోతి.**





పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నిధుల కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగింది అని రానున్న ఎన్నికలలో బిజెపి పార్టీకి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాలి. తెలంగాణ ప్రజలకు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ద్రోహం చేసింధీ .కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాయపర్తి కాంగ్రెస్ పార్టీ,శ్రేణుల నిరసన. రాయపర్తి మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రాజీవ్ చౌరస్తా ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో,తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తులను పెడ చెవినా పెట్టి,బడ్జెట్, కేటాయింపుల్లో తెలంగాణ రాష్టం పై వివక్షతను చూపినందుకు, సామూహిక నిరసన తెలుపుతూ, వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బైఠాయించి, కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ,నిరసన వ్యక్తం చేసినారు.కార్యక్రమంలో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు,ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే నిధులు కేటాయించడం బిజెపి అధికార దాహాన్ని ప్రదర్శించడమేననీ,తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను ఇచ్చిన తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసింది,తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్ర కేటాయింపుల్లో రాష్టానికి, మొండి చేయి చూపెట్టడం, మోడీ నియంతృత్వ పాలనకు నిదర్శమనన్నారు.

# ప్రజ్వాల్ సిడ్స్ పిఎస్ బిందు 2341 తో అధిక దిగుబడి

**మంగపేట,పీబ్రవరి 03(ప్రజా జ్యోతి ):** ప్రజ్వాల్ సిడ్స్ వారి పిఎస్ బింధు 2341 మీరప పంట కాపు పూత కాయ సైజ్ కలర్ చాల బాగున్నాయని రైతు ఉదయ్ ప్రకాష్ తెలిపారు. ఆదివారం మంగపేట మండలం రాజుపేట పంచాయతీ పరిధిలోని దేవానగరం గ్రామంని రైతు ఉదయ్ ప్రకాష్ తన పంట భూమిలో వేసిన ప్రజ్వాల్ సిడ్స్ వారి పిఎస్ బింధు 2341 మిరప పంటను మార్కెట్ ఆఫీసర్స్ ఏ మల్లయ్య జి శ్రీకాంత్ రైతు క్షేత్ర సందర్శన చేసి 210 మంది స్థానిక రైతులతో కంపెనీకి చెందిన ప్లేకార్డ్స్ తో ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా పంట వేసిన రైతు మాట్లాడుతో ప్రజ్వాల్ సిడ్స్ వారి పిఎస్ బింధు 2341 మీరప పంట కాపు పూత కాయ సైజ్ కలర్ చాల బాగున్నాయని ఎకరంకు 30 నుంచి 35 క్వింటాలు దిగు మతి వస్తుందని అనుకుం టునానని అన్నాడు.మళ్ళీ వచ్చే సీజన్ కు కూడ ఇదే సీడ్ పెడతానని రైతులు సంతోషంగా తెలిపారు.




# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం

**మంగపేట, ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి ):** మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, చేరుపల్లి ఉప కేంద్రాన్ని కేంద్ర బృందం డాక్టర్ మురుగేషన్, డాక్టర్ సెంతిలకుమార్ ( పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ బృందం ) సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు మందులు కల్పిస్తున్న వసతులపై, గర్భిణీలు, బాలింతలు వారికి అందే సేవలు గూర్చి వైద్య అధికారిని డాక్టర్ ఎస్. అఖిల హెచ్ డబ్ల్యు సి చేరుపల్లి ఎం ఎల్ హెచ్ పి డా తరుణ్, డా. మనోజ్ కుమార్ ని సిహెచ్ఓ,హెచ్వి,ఏఎన్ఎం, ఆశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ బృందం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉపకేంద్రంలపై చేసిన అధ్యాయాన్ని కేంద్రానికి సమర్పిస్తామని తెలియజేస్తామని అన్నారు.కార్యక్రమంలో కేంద్ర బృందం పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ వైద్యులు డాక్టర్ మురుగేషన్, డా. సెంతిలకుమార్ కేంద్ర బృందం వెంబడి జిల్లా నుండి చిరంజీవి డిపిఓ పాల్గొన్నారు.



## బాలన్న గూడెం పంచాయతీ నిధులు పక్కదారి ?

### సుమారు లక్షల ముప్పై వేల రూపాయలు ఒకరి పేరుతో డ్రా చేసిన వైనం



**మంగపేట,ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి ):** మంగపేట మండలం బాలన్న గూడెం గ్రామపంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి నిధులు పక్కదారి పట్టించారు అని పలువురు ఆరోపిస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే బాలన్నగూడెం పంచాయతీ కార్యదర్శిగా మాలోత్ అంజన్ కుమార్,స్పెషల్ ఆఫీసర్ గా ఆలేటి సుదర్శన్ విధులు నిర్వహిస్తున్నారు. 2024-2025 ప్రస్తుత సంవత్సరం లో సుమారు లక్ష ముప్పై వేల వరకు నిధులు పక్కదారి పట్టినట్లు తెలుస్తుంది. 11 ఆగస్టు 2024 లో దాదాపు 40 వేలరూపాయలు,21 అక్టోబర్ 2024 లో 89 వేల రూపాయలను బాలన్న గూడెం కారోబార్ భార్య శ్యామల పేరు మీద వివిధ కారణాలతో డ్రా చేశారు. ట్రాక్టర్ డిజిల్, మోటార్ రిపేర్, లేబర్ చార్జెస్, దశాబ్ది ఉత్సవాలు, ఆఫీస్ మెంటనేన్స్ వి విధ కారణాలతో డ్రా చేశారు.ఒకరి పేరు మీద లక్షల రూపాయలు డ్రా చేయడం పలు అనుమానాలకు దారితిస్తుంది. కేవలం రెండు తేదీలలో మాత్రమే డ్రా చేయడం ఏమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు.కనీసం గ్రామ సభలో తీర్మానం లేకుండా కేవలం గ్రామ పంచాయతీ సిబ్బంది భార్య పేరు తో ఒకే తేదీలో డ్రా చేయడం ఎందుకు అనే అనుమానాలు కలుగుతున్నాయి. వీటిమీద అధికారులు విచారణ జరిపి ఒకవేళ నిధుల దుర్వినియోగం జరిగితే వారి నుండి రికవరీ చేసి గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలి పలువురు కోరుతున్నారు.

## లక్షలాది డప్పులు వేలాది గొంతుల కరపత్రాలు ఆవిష్కరణ

**ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల సురేష్ మాదిగ**

**ములుగు జిల్లా మంగపేట** మండల కేంద్రం లో సోమవారం లక్షలాది డప్పులు వేలాది గొంతుల గోడ పత్రాలు కర్ర పత్రాలను గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జిల్లా నాయకులు మండల ఇంచార్జి వెంపెల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ పిబ్రవరి 7న హైదరాబాద్ నడి బొడ్డున రాష్ట్ర ప్రభుత్వం మాదిగల వైపు చూసే విదంగా చిర్రలు చిటికెడు పుల్లలతో డప్పులతో హైదరాబాద్ రాజధాని లో ఎన్నడూ జరగని రీతిలో మంద కృష్ణ మాదిగ పిలుపుకు మాదిగ, మాదిగ ఉపకులాలను ఏకం చేసి ఎర్రని ఎండలో గుండెమీద డప్పు పెట్టి కొట్టడానికి మాదిగలు సిద్ధం అవుతున్నాం అని రాష్ట్ర ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయాలి లేకుంటే రాబోయే రోజులల్లో తగిన గుణపాఠం చెప్పుతాం అని మంద కృష్ణ మాదిగ మాటకు కృష్ణ మాదిగ మాటకు మాదిగలం లోబడి ఉంటాం అని అన్నారు. సమాజం లో గిరిజన సంఘాలు మేధావులు విద్యార్థి సంఘాలు ప్రజావాధిక సంఘాలు ప్రతి ఒక్కరు ఎస్సి వర్గీకరణ అమలు చేయాలనీ మద్దతుగా పలుకుతున్నారు అనిఅన్నారు. ఈ కార్యక్రమం లో మొదటి తరం నాయకులు వెంపెల్లి సమ్మయ్య మాదిగ, లంజపెల్లి ముత్యాలు మాదిగ, సీనియర్ నాయకులు నైనారపు కేశవులు మాదిగ, ఎల్పి శ్రీను మాదిగ, జర్నలిస్ట్ ఫోరమ్ మండల అధ్యక్షులు యాసం హరీష్, ఎల్పి రవి కుమార్, ఎల్పి సారయ్య, ఎల్పి ఆదినారాయణ, గౌనె కృష్ణ మాదిగ జాతి గ్రామాసిబ్బంది పాల్గొన్నారు.



# స్వయం సహాయక సంఘం సభ్యురాలును సన్మానించిన కలెక్టర్

**శాయంపేట ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి :** ఇటీవల న్యూ ఢిల్లీ లో నిర్వహించిన జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలకు శాయంపేట గ్రామానికి చెందిన స్వయం సహాయక సంఘ సభ్యురాలు దాసరి కల్పన కి ఆహ్వానం లభించింది. కల్పన స్వయం శాఖ సంఘంలో చేరి అంచలంచలుగా ఎదిగి ఎస్ హెచ్ జి గ్రామ సంఘం, బ్యాంకు లింకేజీ ద్వారా అనేక జీవనోపాదులను సృష్టించుకుని, ప్రస్తుతం నాన్ ఓవెన్ బాగ్స్ తయారీ యూనిట్ని 20 లక్షల రూపాయలతో శాయంపేటలో ఏర్పాటు చేసుకొని ప్రస్తుతం ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగడం జరిగింది. తను నెలకు 10 లక్షల టర్నోవర్ కలిగి సంవత్సరానికి కోటి 20 లక్షల టర్నోవర్ తో విజయవంతంగా తన యూనిట్ ని నిర్వహించుచున్నది ఈ రకంగా స్వయం సహాయక సంఘం నుండి గొప్పగా ఎదిగినటువంటి మహిళలను గుర్తించి సి ఈ ఆర్ పి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఆమెకు జనవరి 26 న నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం లభించింది. తెలంగాణ రాష్ట్రం నుంచి 12 మంది లక్పతి ధీదీ లు పాల్గొనగా అందులో కేంద్ర మంత్రివర్యులతో



ముఖాముఖిలో పాల్గొనేందుకు కల్పన మాత్రమే ఎంపిక కావడం జరిగింది.తను నిర్భయంగా జాతీయ భాషలో తన సక్సెస్ స్టోరీ నీ కేంద్ర మంత్రివర్యులు ముఖాముఖిలో చర్చించారు . సాధారణ పేద మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా ఇట్టి ఘనత సాధించిన దాసరి కల్పన ని సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ఎం శ్రీను, అడిషనల్ డి ఆర్ డి ఓ సుధీర్, డిపిఎంలు, ఏపీఎం లు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కండి

**సైకాలజిస్ట్ పోగు అశోక్,**



**శాయంపేట ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి :** రాబోయే వార్షిక పరీక్షలకు విద్యార్థులందరూ ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పోగు అశోక్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రం లో పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ఉచిత మోటివేషనల్ కౌన్సిలింగ్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా సైకాలజిస్ట్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు వివిధ రకాల సూచనలిస్తూ పరీక్షలంటే భయం ఉండకూడదు అని కాలాన్ని అర్థం చేసుకుంటూ పొదుపుగా వాడుకుంటూ వృధా చేయకుండా సిలబస్ను రివిజన్ చేయాలని రాబోయే పరీక్షలలో మంచి మార్కులను సాధించగలమన్న విశ్వాసం మీ మీద మీకు నమ్మకం ఉండాలని సూచిస్తూ 'టైం మేనేజ్మెంట్' 'ఎగ్జామ్స్ ఫోబియా-స్ట్రెస్' లాంటి వివిధ అంశాలపై విద్యార్థులకు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రజని మాట్లాడుతూ ఇలాంటి కౌన్సిలింగ్ మోటివేషన్ శిక్షణ వలన విద్యార్థులలో భయం పోయి ఎగ్జామ్స్ కు ధైర్యంగా ప్రిపేర్ అవుతారని, ఇలాంటి కార్యక్రమాలను తరచుగా విద్యాసంస్థలలో నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశ్రీ ,గీత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**– బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**– బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం**

**– ప్రజల నుండి వినతుల స్వీకరణ**

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 12, హెల్త్ %డ% సానిటేషన్ 09, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 08, టౌన్ ప్లానింగ్ 30, మంచినీటి సరఫరా 04, హార్టికల్చర్ 01 మొత్తం



64 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, హెచ్ ఓ రమేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య కారణంగా అవివాహిత మహిళ ఆత్మహత్య

**హసన్ పర్తి జనవరి -03(ప్రజాజ్యోతి):**



కడుపునొప్పి తాళలేక జీవితంపై విరక్తి చెంది ఓ అవివాహిత మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన తోడుసు స్రవంతి(24) గతకొంత కాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ అనారోగ్యానికి గురైంది.కడుపునొప్పి భరించలేక, జీవితంపై విరక్తి చెంది సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆమె తండ్రి సమ్మయ్య పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు.

# మారెమ్మ గుడి నిర్మాణం చేపట్టడం నా పూర్వజన్మ సుకృతం

**బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి.**

**మైలారం గ్రామం లో మారెమ్మ గుడి పునరనిర్మాణ పనులు ప్రారంభించిన బిళ్ల సుధీర్ రెడ్డి.**

**రాయపర్తి, ఫిబ్రవరి 3 ,ప్రజా జ్యోతి.**

మండలంలోని మైలారం గ్రామం లో గ్రామస్థుల అభ్యర్థన మేరకు బిళ్ళ సంజీవ రెడ్డి జ్ఞాపకార్థం వారి తనయుడు బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి మారేమ్మ గుడి నిర్మించి గ్రామానికి అంకితం చేయడం జరిగింది. ప్రస్తుతం అదే గుడి కి నూతన హంగులు సమకూర్చడానికి పూనుకోవడం తో మైలారం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి గుడి నిర్మించి ఇవ్వడం నాయొక్క పూర్వజన్మ సుకృతం గా బావిస్తున్నా అన్నారు. మండలం లో ఎక్కడ గుళ్ళు నిర్మించినా నా



వంతు గా ఆర్థిక సహాయం చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుమతి యాదవ రెడ్డి, ఎంపీటీసీ వెంకన్న గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కారు బైక్ ఢీ -ముగ్గురికి గాయాలు

**హసన్ పర్తి, జనవరి-03(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల శివారులో గల హైదరాబాద్ నుండి భూపాలపట్నం హైవే(ఔటర్ రింగ్ రోడ్డు )పై ముచ్చర్ల -నాగారం క్రాస్ దగ్గర బైకును కారు ఢీకొనగా బైక్ పై వెళు న్న ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు. గాయపడిన వారిని హసన్ పర్తి, కె యు సి అంబులెన్సు ల సిబ్బంది సిబ్బంది సాదిక్ పాషా, నాగరాజు, మేకల రవి, సురేష్ సహాయంతో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన కుమారస్వామి(42), యాదగిరి(30),ప్రకాష్ (30) ముగ్గురు హసన్ పర్తి మండలం నాగారం గ్రామానికి చెందిన వారుగా పోలీస్ లు వెల్లడించారు.





# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పలాభిషేకం

**మాదిగ చేసి జిల్లా కార్యదర్శి యాసం శ్రీను**

**వెంకటాపురం,ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో మాదిగ జేఏసీ ములుగు జిల్లా కార్యదర్శి యాసం శ్రీను ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణపై భారత అత్యున్నత న్యాయస్థానం(సుప్రీంకోర్టు) మానవతా తీర్పుతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన కమిషన్ తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తున్న తరుణంలో ఈనెల 5,6 తేదీలలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలలో చర్చించి తుది నిర్ణయం తీసుకోబోతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను హర్షిస్తూ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసి తన చిత్తశుద్ధిని చాటుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొడారి అభినయ్,బొంతల సమ్మయ్య,యాసం చరణ్, గౌతమ్,చిట్యాల శేషు,గుద్దేటి విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ వున్న క్రీడాకారులకు ప్రోత్సహం





వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 03, ప్రజా జ్యోతి:** క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ క్రీడాకారులకు సూచించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం ముగిసిన రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ మీట్‌లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన అభినందన సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరయి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ వ్యక్తిగతంగా కలిసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా క్రీడాకారులను ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ పూర్తి స్థాయిలో క్రీడలకు సమయాన్ని కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తి స్థాయి సహాయ సహకారాలను అందజేయడం జరుగుతుందని, ముఖ్యంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోవు జాతీయ స్థాయిలో ఇదే రీతిలో ప్రతిభ కబరుస్తారని సిపి ఆశభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, ఏసిపిలు నాగయ్య, పార్ధసారధి, సురేంద్ర, మధుసూధన్, అనంతయ్య, ఆర్. చంద్రశేఖర్, శ్రీనివాస్, శ్రీధర్ పాల్గోన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష కు నిరసనగా ధర్నా

**దామెర, ఫిబ్రవరి 03, ప్రజాజ్యోతి:** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష కు నిరసనగా దామెర మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు దామెర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ, ధర్నా చేశారు. ఈ సందర్బంగా మన్నెం ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణపై వివక్ష చూపించినారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులు ఉండి బడ్జెట్లో తెలంగాణకు దక్కింది గుండు సున్నా.. గాడిద గుడ్డు.. అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, జిల్లా నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ దామెర శంకర్, మొద్దు ప్రవీణ్, దూరిశెట్టి బిక్షపతి, గొల్లపల్లి రవి, దుబాసి రాజేందర్, బింగి రాజేందర్, జంగిలి వేణు, మాదాసి వెంకన్న, రవి యాదవ్, రాస మల్ల కిరణ్, పోలేపాక బిక్షపతి, జన్ను రామచందర్, జక్కుల కుమార్, ఆకునూరు రమేష్, కూనాటి రామకృష్ణారెడ్డి, లింగారెడ్డి, కులమల్ల రవీందర్, గోల్కొండ రాజన్న, మండల యూత్



అధ్యక్షులు నల్ల సుధాకర్, జల ప్రవీణ్, దామెర రతన్, ప్రేమ్ కుమార్, ప్రశాంత్, బగాధి రమేష్, మల్లారెడ్డి, గజ్జల కరుణాకర్, దశరథం, పోతుల కొమ్మాలు, సదిరం లింగయ్య, రవి యాదవ్, రాజు యాదవ్, కొత్తూరు ముత్తయ్య, కొమ్మాలు, కుమార్ స్వామి, వెంకట్ స్వామి, ఆకునూరు సృజన్, సందీప్, సిలివేరు నర్సయ్య, చెట్టుపెల్లి మధుకర్, కోల రాజు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేసిన కార్యకర్తలు

**జింక్ రాం తండాలో సంబరాలు**

**రాయపర్తి మండలం జింక్ రాం తండాలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన తండా ప్రజలు.**

**రాయపర్తి, ఫిబ్రవరి 3, ప్రజాజ్యోతి.**

రాయపర్తి మండలంలోని జింకరాం తండా గ్రామంలో సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, మండల అధ్యక్షులు రవిందర్ రెడ్డి మండల ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఉత్సాహంగా గ్రామ ప్రజలు కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు.. వేడుకల్లో పార్టీ నేతలు, తండా ప్రజలు, యువనాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి, తండా ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని నిరుపేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేసి, ఎమ్మెల్యే సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తండా అభివృద్ధికి సంబంధించి ప్రజల నుండి అభిప్రాయాలు, సమస్యలు స్వీకరించారు.ఈ సందర్భంగా మండల ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి తండాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. తండా ప్రజలకు నూతన అవకాశాలు కల్పించేలా పలు ప్రణాళికలు రూపొందిస్తున్నారు అని అన్నారు. సేవా కార్యక్రమాల పట్ల వారు చూపే నిబద్ధత, ప్రజా సంక్షేమంపై వారు చూపే శ్రద్ధ ప్రశంసనీయం అని కొనియాడారు. తండా గ్రామంలో ఎమ్మెల్యే జన్మదినాన్ని ప్రజల మధ్య జరుపుకోవడం గొప్ప గర్వకారణం అని అన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నా జన్మదినాన్ని ఇలా ప్రజల మధ్య జరుపుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. నా కోసం చేసిన ప్రతి కార్యక్రమానికి హృదయపూర్వక కృతజ




## ట్రాన్స్జెండర్ సర్టిఫికెట్ అందజేసిన కలెక్టర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 03, ప్రజా జ్యోతి:** హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సోమవారం హనుమకొండ జిల్లాకు సంబంధించిన ఐదుగురు ట్రాన్సజెండర్లకు ట్రాన్స్జెండర్ సర్టిఫికెట్ మరియు ట్రాన్స్జెండర్ గుర్తింపు కార్డ్ అందచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి, మహిళ , శిశు, వయోవృద్ధులు మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ, మరియు ఎఫ్.ఆర్.ఓ రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన గాజుల నిరంజన్



**పరకాల, జనవరి 03, ప్రజా జ్యోతి:** భారతీయ జనతా పార్టీ హనుమ కొండ, వరంగల్ జిల్లాలకు నూతనంగా నియమితులైన అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ ను బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ సోమవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు.

## ముల్కనూర్ ఎస్ ఆర్ కె లీడ్ పాఠశాలలో సరస్వతీ దేవీ ప్రత్యేక పూజలు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి....**ముల్కనూర్ లోని ఎస్ ఆర్ కె లీడ్ పాఠశాలలో సరస్వతీ దేవీకి పాఠశాల చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. వసంత పంచమి వేడుకలను వేద పండితులు కోటేశ్వర చారి మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, వచ్చే విద్యా సంవత్సరం (2025-26) నుండి 6 వ, తరగతి నుండి 10 వ తరగతి అప్ గ్రేడ్ చేస్తున్న సందర్భంగా, సరస్వతీ అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక బృందం కవిత, ఉమా మహేశ్వరి, శృతి, సంధ్య, లావణ్య, అశ్విని, అస్మా, ఆదరి అశ్విని, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడలో ప్రజా వ్యతిరేక బడ్జెట్ కాపీల దగ్ధం

**మరిపెడ, ఫిబ్రవరి03(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన2025 -26 కేంద్ర బడ్జెట్ లో పేదలకు, రైతులకు,అసంఘటితరంగ కార్మికులకు.విద్యా వైద్య రంగాలకు. తీవ్రమైన నష్టం జరిగింది వివిధ రంగాలకు నిధులు కేటాయించటంలో వైఫల్యం జరిగిందని.ఈ బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు సంపన్నులకు పెట్టుబడిదారులకు ఊడిగం చేసే విధంగా ఉందని సీపీఎం మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు. సోమవారం బస్సు స్టాండ్ సెంటర్ లో సీపీఎం ఆధ్వర్యంలో నిరసనగా బడ్జెట్ కాపీలను దగ్ధం చేయటం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ 2025 -26 సంవత్సరాల గాను 50 లక్షల 65 345 కోట్లు కేటాయించినట్లు కనబడుతున్న.సామాన్య ప్రజలకు ఆహార భద్రత విధానానికి విద్య వైద్య రంగాలకుతగ్గింపులుకనపడుతున్నాయని అన్నారు. కేటాయించిన బడ్జెట్ కూడా పూర్తిగా అమలు చేయడం లేదని గతంలో పట్టణాల అభివృద్ధి కోసం 30 వేల కోట్ల రూపాయలు2024 బడ్జెట్లో కేటాయించగా కేవలం14 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.ప్రధాన రంగాలైన వ్యవసాయ రంగం దానిమీద ఆధారపడి పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు ఈ బడ్జెట్లో రెండు లక్షల 5 వేల కోట్లు కేటాయించాల్సిన అవసరం ఉంది కానీ కేంద్ర ప్రభుత్వం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారు దానిలో 25 వేల కోట్లు పాత బకాయిలు ఉన్నాయి.200 రోజులు పని కల్పించాల్సింది గాను కేవలం 60-70 రోజులు మాత్రమే కొనసాగుతున్నది. రోజుకి 600 రూపాయలు చొప్పున కూలి వేతనం ఇవ్వాల్సింది ప్రస్తుతం 150 రూపాయలు 200 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు.దేశంలో 45 కోట్ల మంది ఉపాధి కార్మికులు ఉన్నారని వారి జీవన అభివృద్ధికి ఆర్థిక అభివృద్ధికి ఈ బడ్జెట్ తోడ్పడే విధంగా లేదని అన్నారు.వ్యవసాయ రంగంపై 65 శాతం దేశం ఆధారపడి ఉన్నది దేశ సంపదకు 16% వ్యవసాయరంగం ద్వారానే ఆదాయం వస్తుంది కానీ నిధులు కేవలం 1,71, 437 కోట్లు కేటాయించటం అత్యంత దారుణం వ్యవసాయ రంగాన్ని కుదించారు అన్నారు.మరోవైపు విద్యారంగానికి కేవలం1,28,000 కోట్లు కేటాయించటం ఆరోగ్య రంగానికి 98,311 కోట్లు కేటాయించడం ఈ రంగాలపై ప్రభుత్వ




చిన్న చూపు కనపడుతుంది విద్యా వైద్యం కార్పొరేట్ ప్రైవేటీకరణ అవుతున్నది.సందర్భంగా బడ్జెట్లో పది శాతం నిధులు కేటాయించాల్సిన విద్యారంగానికి కేవలం ఒకటి పాయింట్ ఐదు శాతం మాత్రమే కేటాయించడం జరిగింది. సామాజిక రంగాల అభివృద్ధికి నిర్మాణం మంచినీటి సౌకర్యం గ్రామీణ పాండవులు మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులను కేటాయించడంలో వైఫల్యం జరిగింది మరోవైపు కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలని 15 లక్షల కోట్ల ఆదాయం వచ్చే వాటిని కట్టబెడుతున్నారు. కార్పొరేట్ శక్తులు పది లక్షల కోట్ల పైన బకాయిలు వివిధ బ్యాంకులలో అప్పులు ఉన్నారు వారిని వసూల్ చేయాల్సిన ప్రభుత్వం అవి రద్దు చేయటం దుర్మార్గమైన చర్య సంపన్నులపై 30% పైగా పన్ను వేయాలి కానీ 20% మాత్రమే పన్ను విధిస్తున్నారు.మరో ప్రజలపై 35 శాతం పన్నులు వేస్తున్నారు ఎల్ఐసి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలు ఆదాయంలో ఉంటూ కోట్లాదిమందికి అభివృద్ధికి దోహదం చేస్తున్న ఈ రంగంలో 100% ప్రైవేట్ పెట్టుబడులు సంస్థలు తీసుకురావాలని.100% పెట్టుబడులు ఎఫ్డిఐలకు అనుమతిని ఇచ్చింది ఈ తప్పుడు విధానం కారణంగా ప్రభుత్వ రంగ ఎల్ఐసి దెబ్బతింటుంది లక్షలాదిమంది ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉన్నది దేశ సమైక్యతకు సార్వభౌమాధికారానికి భంగం కలిగించే చర్యని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మరిపెడ మండల నాయకులు బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్,దొంతు మమత, కొండఉప్పలయ్య,దొంతు సోమన్న,భయ పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు నిధులేవి...

**– కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం..**
**– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోళ్లేటి మాదవరెడ్డి**



**సంగెం,(ప్రజాజ్యోతి):** దేశ ప్రజల బడ్జెట్ అంటూ ప్రధాని మోదీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోళ్లేటి మాదవరెడ్డి అన్నారు.సోమవారం రోజున కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ సంగెం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్రంలో పది సంవత్సరాలు బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో అన్యాయం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రం నుంచి బీజేపీ ఎంపీలు ఉన్నా బడ్జెట్ను తీసుకురావడంలో అలసత్వం వహించారన్నారు.కార్మికులు,వ్యవసాయ అనుబంధ రంగాలకు ఆశించినంత నిధులు కేటాయించపోవడం దారుణమన్నారు.సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది కల్పించేందుకు ఎలాంటి చర్యలు లేవని అన్నారు.వేతన జీవులను పెద్దఎత్తున సంతృప్తి పరుస్తామంటూ గొప్పలు చెప్పి ముష్టి వేసినట్టు ఊరట కల్పించారని విమర్శలు చేశారు.దేశ ప్రజల బడ్జెట్ అంటూ ప్రధాని మోదీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.రాష్ట్రంలో బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు,8 మంది ఎంపీలున్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేక పోయారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి,పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ మెట్టుపల్లి రమేష్,మడతా కేశవులు,మండల మహిళా అధ్యక్షురాలు సంధ్యరాణి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అప్పాల కవిత,ఏఎంసి మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు,యూత్ అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్,ఎస్సి సెల్ అధ్యక్షులు రాజు,సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు,పులి సాంబయ్య,మాజీ సర్పంచ్లు ఇండ్ల రవి,పోతుల ప్రభాకర్,మీసా రమేష్,మాదినేని రాంరెడ్డి,చైర్మన్ బొమ్మల రమేష్,బండి రాధిక,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహ్మద్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

# బిసి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చెవ్వ మొగిలి యాదవ్

**సంగెం,(ప్రజాజ్యోతి):** తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని మొ%శీ%ద్రాయి గ్రామానికి చెందిన చెవ్వ మొగిలి యాదవ్ ని నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ తెలిపారు.తమ కుల సంఘంలో బిసి కుల సంఘాలలో ఉన్న కులాలకు అతీతంగా చైతన్య పరుస్తూ వారి హక్కుల సాధన కొరకు తన వంతు కృషి చేస్తున్న మొగిలి ని గుర్తిస్తూ ఈ పదవిలో అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.అనంతరం చెవ్వ మొగిలి యాదవ్ మాట్లాడుతూ..నా పై నమ్మకంతో రాష్ట్ర పదవి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్,తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్,తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లపు సమ్మయ్యకి,తెలంగాణ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూతనకంటి ఆనందం,తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతికి,తెలంగాణ అరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజభింకార్ అశోక్,తెలంగాణ మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్,తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాసమళ్ళ బాలకృష్ణ,తెలంగాణ సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిపిరిశెట్టి శ్రీనివాస్, తెలంగాణ గంగిరెద్దుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిడ్డి కనకయ్య,తెలంగాణ పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, దాసరి సంఘం అధ్యక్షులు కాజిపేట వెంకటరామ్ నర్సయ్య,యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కేదారి యాదవ్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బయ్యస్వామి,లీగల్ అడ్వైజర్ ప్రతాపగిరి



బిక్షపతి,గంగపుత్ర సంఘం నాయకులు బర్కం రాంమోహన్,బండి మహేందర్ గౌడ్,కటకం విజయకుమార్,చింత నాగరాజు ఏనుగుతల యాదగిరి,ప్రతాపగిరి గోవర్ధన్,ఆడుపా మహేష్, గోగికార్ క్రాంతికుమార్,బేతి రాజు,కర్రు రాజేందర్,అల్లెపు శ్యామ్,వాసూరి ఎల్లం,మునికుంట్ల ఐలయ్య,బొంత కాంతం,బక్కతట్ల రాజు యాదవ్,బొమ్మిడి సత్యనారాయణ,కృతజ్ఞతలు తెలిపారు

# బెస్ట్ ఉత్తమ పైలట్లకు ప్రశంసలు

**మహాముత్తారం,ఫిబ్రవరి 3. ప్రజాజ్యోతి**

మండల కేంద్రంలో ఉన్నటువంటి 108 అంబులెన్స్ లో పనిచేస్తున్న పైలెట్స్ వేముల స్వామి మరియు పైడాకుల సంపత్ లు 108 అంబులెన్స్ లో ఎన్నో అత్యవసర సేవలు అందిస్తూ అదేవిధంగా అంబులెన్స్ యొక్క మెయింటెనెన్స్ చూసుకుంటూ బెస్ట్ కే ఎం పి ఎల్ గత ఆరు నెలలుగా రిపోర్ట్స్ ప్రకారం ఎన్నో అత్యవసర సేవలు అందిస్తూ మరియు బెస్ట్ కేపీఎల్ తీసుకు వచ్చినందుకు ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ గుర్తించి వారిని బెస్ట్ ఉత్తమ పైలట్ గా ఎంపిక చేసి , వారికి స్టార్ అవార్డ్స్ ప్రశంస పత్రాలను భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మరెన్నో అత్యవసర సేవలు మండలంలోని ప్రజలకు అందిస్తూ ఇంకెన్నో బెస్ట్ ఉత్తమ అవార్డ్స్ తీసుకోవాలని 108 డిస్టిక్ మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ ఆకాక్షించారు.



# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అజ్మీరా నితిన్ కుమార్ ఎంపిక...

**–అభినందించిన సంగెం మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టుపల్లి ఏలీయా**



**సంగెం,(ప్రజాజ్యోతి):** మండలంలోని పొచమ్మ తండా గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు అజ్మీర నితిన్ కుమార్ తండ్రి అజ్మీర సాంబయ్య,రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపిక చేశారు.ఇటీవల ఓ సిటీలో జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ క్రీడలలో పాల్గొని ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు సంగెం మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టుపెల్లి ఏలియా తెలిపారు.ఈ నెల 4వ తారీఖు నుండి ఏడవ తారీకు 71 వ సీనియర్ ఇంటర్ డిస్టిక్ స్టేట్ కబడ్డీ క్రీడల్లో పాల్గొంటరాని వారు తెలిపారు.

# కోటగుళ్లలో ఘనంగా వసంత పంచమి పూజలు

## భారీగా తరలివచ్చిన భక్తులు
## స్వామివారికి ప్రత్యేక అలంకరణ

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 03**

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం గణపేశ్వరుడు, నందీశ్వరుడిని భవాని మాతను పట్టు వస్త్రాలతో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో



ప్రత్యేకంగా అలంకరించారు. పూజ కార్యక్రమాల అనంతరం భక్తులకు ఆలయ అర్చకులు నాగరాజు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

# శిక్షణ నేర్చుకున్న అంశాలు పాఠశాలల్లో అమలు చేయాలి

## జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాయిత లక్ష్మణ్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 03**

రెండు రోజుల కెరీర్ గైడెన్స్ లో ఉపాధ్యాయులు నేర్చుకున్న వివిధ అంశాలను విద్యార్థులకు సులభంగా నేర్పాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాయిత లక్ష్మణ్ అన్నారు.చెల్పూర్ ఉన్నత పాఠశాలలో రెండు రోజుల కెరీర్ గైడెన్స్ శిక్షణ ముగింపు సమావేశం ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ అధ్యక్షతన జరిగింది.విద్యార్థుల్లో ధనాత్మక ఆలోచనలను పెంచాలని వారి సర్వతో ముఖాబివృద్ధికి కృషి చేయాలని అన్నారు.స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని అన్నారు.సమర్ధవంతంగా బోధించిన



రిసోర్స్ పర్సన్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. ,రిసోర్స్ పర్సన్స్ చల్ల కిషన్ రెడ్డి,సాధు మమత,నరేందర్ ,వీరాటి అమల సుమారు 86 మంది స్కూల్ అసిస్టెంట్ టీచర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

**పాలకుర్తి ఫిబ్రవరి 03( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలును సోమవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగని కుమారస్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ లు ఎర్రబెల్లి రాఘవరావు, హరి ప్రసాద్, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య గౌడ్ మాజీ ఎంపీపీలు శ్రీనివాస్ గౌడ్ , గడ్డం యాక సోమయ్య, గాదెపాక భాస్కర్, జలగం కుమార్, మండల యూత్ అధ్యక్షులు మదసు హరీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల భాస్కర్, భాస్కర్, పన్నీర్



వెంకన్న, పెనుగొండ రమేష్, కామరపు సునీల్, మాజీ సర్పంచ్ యాకాంత రావు,గోనే మహేందర్ రెడ్డి, పోగు శ్రీనివాస్, ఆకుల నాగరాజు, కమ్మగాని రమేష్, గాదపాక ఎల్లయ్య, ఎడవెల్లి దండయ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజల అభివృద్ధికి పని చేయటం నా కర్తవ్యం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి) :** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై యశస్విని రెడ్డి జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ యశస్విని రెడ్డి ప్రజా సంక్షేమాన్ని ముందుంచుకొని పనిచేస్తున్న నాయకురాలని, పాలనలో పారదర్శకత, అభివృద్ధికి వారి కృషి ఎనలేనిదని కొనియాడారు. సామాజిక సేవలో వారు చూపుతున్న ప్రాముఖ్యత, నియోజకవర్గ అభివృద్ధి పట్ల కట్టుబాటు చాలా గొప్ప విషయమని, నూతన వయసులో మరింత శక్తి, సంపద లభించి, ప్రజా సేవలో కొనసాగాలని మనసారా ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తనను అభిమానించి, ఆశీర్వదించిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని చెప్పారు. మీ అభిమానం, సహకారం ఎప్పుడూ ఉంటేనే మంచి మార్పులు తీసుకురాగలం అని అన్నారు. ప్రజల అభివృద్ధికి పనిచేయడం నా కర్తవ్యమని, న్యాయసమ్మతంగా, నిబద్ధతతో ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని, స్వీట్లు పంపిణీ చేశారు.





# విద్యుత్ షాక్ తో దుక్కిటేద్దు మృతి

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 03**

గణపురం మండలంలోని అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన ఇనుగాలా రవికి చెందిన దుక్కి టెద్దు సోమవారం విద్యుత్ షాక్ తో మృతి చెందింది. సుమారు 60 వేల విలువచేసే ఎద్దు మృతి చెందడంతో బాధిత రైతు కన్నీరు మున్నీరుగా విలపించాడు. తన ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

# వసంత పంచమి సందర్భంగా ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది.




**గణపురం ప్రజాజ్యోతి జనవరి 03** గణపురం గ్రామంలో ఫ్రొబేల్ మోడల్ హైస్కూల్ లో వివిధ గ్రామాల మండలాల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు తీసుకొని వచ్చి అక్షరాభ్యాసం చేయించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని పూజారి వేణుగోపాలాచార్యులు వేదమంత్రాలు సరస్వతి దేవి పూజలు నిర్వహించి అనంతరం నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు ఈ కార్యక్రమానికి పేరెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొని తమ పిల్లలు అక్షరాభ్యాసం పూర్తి చేసుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించడానికి ఎక్కడికో వెళ్లినవసరం లేకుండా మన పాఠశాలలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది అని తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు ప్రిన్సిపాల్ కృష్ణ సార్ గారు మాట్లాడుతూ పిల్లలను అక్షరాభ్యాసం కానిదే పాఠశాలకు పంపడానికి సిద్ధంగా లేరని అందుకోసమే నూతన పేరెంట్స్ ఎక్కడికో వెళ్ల అవసరం లేకుండా వసంత పంచమి నిర్వహించడం ద్వారా పాఠశాలలో విచ్చేసిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నూతన విద్యార్థులు అడ్మిషన్ చేయించుకోవడానికి 3-2-2025 నుండి 10-2-2025 వరకు ఎలాంటి అడ్మిషన్ రుసుము లేకుండా విద్యార్థులకు అడ్మిషన్ పొందవచ్చని తెలియజేశారు ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం మరియు పేరెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజల అభివృద్ధికి పని చేయటం నా కర్తవ్యం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి) :** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై యశస్విని రెడ్డి జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ యశస్విని రెడ్డి ప్రజా సంక్షేమాన్ని ముందుంచుకొని పనిచేస్తున్న నాయకురాలని, పాలనలో పారదర్శకత, అభివృద్ధికి వారి కృషి ఎనలేనిదని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తనను అభిమానించి, ఆశీర్వదించిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని చెప్పారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని, స్వీట్లు పంపిణీ చేశారు.

